సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

హనుమకొండ చౌరస్తా, జూన్ 17 : సివిల్స్‌లో ఉచిత శిక్షణ కోసం అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల వారు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ సంచాలకుడు జగన్‌మోహన్ తెలిపారు. http://tsstudycircle.co.inలో వచ్చే నెల 10వ తేదీ వరకు వరకు దరఖాస్తు చేసుకోవాలని, జూలై 27న ఎంపిక పరీక్ష నిర్వహిస్తామని, మెరిట్ ఆధారంగా ప్రవేశం కల్పిస్తామన్నారు. ఎస్సీ స్టడీ సర్కిల్ బంజారాహిల్స్ హైదరాబాద్‌లో సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షకు ఉచిత వసతి, భోజనంతో కూడిన శిక్షణ ఇస్తామన్నారు.

లైంగికదాడి కేసులో వ్యక్తి అరెస్టు

కాజీపేట, జూన్ 17 : బాలికపై లైంగిక దాడి చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. సీఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపేట పట్టణం రహ్మత్‌నగర్‌లోని బంధువుల ఇంట్లో ఉంటున్న ఓ బాలికను భట్టుపల్లికి చెందిన రాజారపు ఉమేశ్ ఈ నెల 8న తన ద్విచక్ర వాహనంపై బలవంతంగా తీసుకెళ్లాడు. మైనర్ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఎస్సై నవీన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి బాలిక ఆచూకీ కనుగొన్నట్లు తెలిపారు. రాజారపు రమేశ్ కొంత కాలంగా తనను ప్రేమిస్తున్నానంటూ వేధిస్తున్నాడని, ఏడాది క్రితం హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌లోని ఓ ఇంట్లో తనపై లైంగిక దాడి చేశాడని బాలిక చెప్పింది. ఈ మేరకు లైంగికదాడి కేసు నమోదు చేసి ఉమేశ్‌ను సోమవారం భట్టుపల్లిలోని అతడి ఇంట్లో అదుపులోకి తీసుకుని, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

మాంసం దుకాణాల్లో తనిఖీ

కరీమాబాద్, జూన్ 17 : గ్రేటర్ అధికారులు సోమవారం మాంసం దుకాణాలను తనిఖీ చేశారు. అండర్‌రైల్వేగేట్ ప్రాంతంలోని దుకాణంలో మాంసాన్ని ఫ్రిడ్జ్‌లో ఉంచి అమ్మకాలు చేయడం ద్వారా ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని సోషల్ మీడియా ద్వారా తెలవడంతో తనిఖీలు చేపట్టి జరిమానా విధించారు. ఈ తనిఖీలో శానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య, సిబ్బంది గాదె కుమార్ పాల్గొన్నారు.

రైలు కింద పడి ఒకరి ఆత్మహత్య

కరీమాబాద్, జూన్ 17 : చింతలపల్లి రైల్వేస్టేషన్ మధ్య పుప్పాలగుట్టకు చెందిన నట్టే బాలరాజు(50) రైలుకింద పడి సోమవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇందుకు కారణాలు తెలియరాలేదు. అతడి వద్ద ఉన్న ఫోన్ ఆధారంగా కుటుంబసభ్యులకు రైల్వే పోలీసులు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఎంజీఎం దవాఖాన మార్చురీలో భద్రపరిచారు.

గీత కార్మికుడికి గాయాలు

చెన్నారావుపేట, జూన్ 17 : మండలంలోని జల్లి గ్రామంలో సోమవారం గీత కార్మికుడు మెరుగు సంపత్ ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి జారి పడడంతో గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే అతడిని ఎంజీఎం దవాఖానకు తరలించారు. గౌడ సంఘం నాయకులు పరామర్శించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ Urgent Requirement for Corporate DSA Office Fresher & Exp. Female Tele-Callers, Quali: 12th & Best Talking Skills. Vacancies-30, Sal+Incentives etc., Job Location: HNK. Cont: 9032744373.
NTW-7701

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565

కాజీపేట : దర్గాలో పీఠాధిపతి ఖుస్రుపాషాకు శుభాకాంక్షలు తెలుపుతున్న రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

ఆత్మకూరు : హౌసుబుజుర్గు గ్రామంలోని ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

శాయంపేట : మండల కేంద్రంలోని ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

భక్తిశ్రద్ధలతో బక్రీద్

- జిల్లా వ్యాప్తంగా ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు
- కిక్కిరిసిన ఈద్గాలు, మసీదులు

న్యూస్ నెట్‌వర్క్, జూన్ 17 : జిల్లా వ్యాప్తంగా సోమవారం బక్రీద్‌ను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. దర్గా కాజీపేటలో సయ్యద్ షా అప్జల్ బియాబానీ దర్గా పీఠాధిపతి ఖుస్రుపాషా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆత్మకూరు మండలంలోని ఆత్మకూరు, హౌసుబుజుర్గు, గూడెప్పాడ్, అక్కంపేట, నీరుకుళ్ల, పెంచికల్‌పేట, చౌళ్లపల్లి, మల్కపేట, కటాక్షపురం గ్రామాల ఈద్గాల వద్దకు ముస్లింలు సామూహిక ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దామెర మండలంలోని ఊరుగొండ ఈద్గాలో వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ ప్రార్థనలు చేశారు. ఓగులాపురం సైలానీబాబా దర్గాలో పీఠాధిపతి సైలానీబాబా, కోగిల్వాయిలో మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అక్తర్ పాల్గొన్నారు. శాయంపేట శివారులోని ఈద్గాలో మత పెద్ద నసీరుద్దీన్ ప్రార్థనలు చేశారు. భీమదేవరపల్లి మండల ముస్లింలకు మంత్రి పొన్నం ప్రభాకర్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్, జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్‌కుమార్ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఐనవోలు మండలంలోని పున్నేల్ గ్రామంలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్ అలీ ముస్లింతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. పున్నేల్, ఒంటిమామిడిపల్లి, లింగమోరిగూడెం, కక్కిరాలపల్లి, పంథిని, ఐనవోలు గ్రామాల్లో ఈద్గాల వద్ద ముస్లింలు ప్రార్థనలు చేశారు.



హనుమకొండ బొక్కలగడ్డలోని ఈద్గాలో సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

దామెర : ఊరుగొండ ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఐనవోలు : పున్నేల్‌లో ప్రార్థనల్లో పాల్గొన్న జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్ అలీ, ముస్లింలు

పోతననగర్ ఈద్గాలో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

వరంగల్, జూన్ 17 : కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అండగా నిలుస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం బక్రీద్ సందర్భంగా పోతననగర్ ఈద్గాలో ఆమె ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ముస్లింల సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈద్గా, మసీద్, దర్గాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని చెప్పారు. అనంతరం ముస్లిం మత పెద్దలు మంత్రి కొండా సురేఖను సత్కరించారు. కార్యక్రమంలో అయూబ్, వసీం, నవీన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలి

కాజీపేట, జూన్ 17 : సమాజంలోని ప్రతి మహిళ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సఖీ లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి అన్నారు. కాజీపేట విష్ణుపురిలో మహిళా సంఘాల వీవో అధ్యక్షులు, గ్రూప్ మహిళలకు సోమవారం సఖీ కేంద్రం ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. ఆపదలో ఉన్న మహిళలు, బాలికలు 0870-2452112 లేదా టోల్ ఫ్రీ నంబర్ 181కు ఫోన్ చేయాలన్నారు. సఖీ వన్ స్టాఫ్ కేస్ వర్కర్ హరిత పాల్గొన్నారు.

ఎంపీ డాక్టర్ కడియం కావ్యను సన్మానిస్తున్న టీఎన్జీవోస్ నేతలు

ఎంపీ కావ్యను కలిసిన టీఎన్జీవోలు

హనుమకొండ, జూన్ 17 : వరంగల్ ఎంపీ కడియం కావ్యను జిల్లా టీఎన్జీవోస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం హనుమకొండలోని ఎంపీ నివాసంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో కావ్యను కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం, ఇన్‌కం ట్యాక్స్ పరిధి పెంపు సమస్యల పరిష్కారానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఉద్యోగుల సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని టీఎన్జీవోలకు ఎంపీ కావ్య హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేశ్, కేంద్ర సంఘం నేతలు శ్యామ్‌సుందర్, లక్ష్మీప్రసాద్, ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు, హనుమకొండ జిల్లా నేతలు రాజ్యలక్ష్మి, జయంతి, మాధవి, రాజమౌళి, బింగి సురేశ్, రామ్‌ప్రసాద్, రాజేశ్ ఖన్నా, గౌతం, రామాంజనేయులు, రాజీవ్, అనూప్, ప్రణయ్, పృథ్వీ, సుధాకర్, శ్రీనివాస్, శివ, సాయి పాల్గొన్నారు.

కేయూ వీఎస్ నుంచి విడుదలై వస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

'అక్రమ కేసులకు భయపడేది లేదు'

నయీంనగర్/హనుమకొండ చౌరస్తా, జూన్ 17 : సీఎం రేవంత్‌రెడ్డి పెడుతున్న అక్రమ కేసులకు భయపడేది లేదని బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ అన్నారు. కాకతీయ కళాతోరణాన్ని తెలంగాణ రాజముద్ర నుంచి తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం(బీఆర్ఎస్వీ) ఆధ్వర్యంలో జూన్ 1న నిరసన కార్యక్రమం చేపట్టగా, పోలీసులు తనతో పాటు బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి సంగని సూర్యకిరణ్, రూరల్ జిల్లా కోఆర్డినేటర్ పిల్లల నాగరాజ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు గొల్లపల్లి వీరస్వామిపై అక్రమంగా కేసు నమోదు చేసి, అరెస్టు చేసి, సొంత పూచికత్తుపై విడుదల చేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్యయుతంగా చేసిన నిరసనకు కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు నమోదు చేయడం హేమమైన చర్య అని అన్నారు. కాగా, విద్యార్థి నాయకులకు బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు వినోద్, ఉపాధ్యక్షుడు శ్రీరాం కిరణ్‌కుమార్, పటేల్ మద్దతుగా నిలిచారు.

చెత్త డంపింగ్ కోసం బారులు తీరిన స్వచ్ఛ ఆటోలు

చెత్త 'డంపింగ్'కు బారులు

వరంగల్, జూన్ 17 : నగర పాలకసంస్థకు చెందిన స్వచ్ఛ ఆటోలు చెత్త డంపింగ్ కోసం బారులు తీరాయి. కొద్ది రోజులుగా బాలసముద్రంలోని సెకండ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను మూసివేయడంతో మొన్నటి వరకు ఉర్సు గుట్ట వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక డంపింగ్ కేంద్రంలో స్వచ్ఛ ఆటోలు చెత్త డంపింగ్ చేశాయి. ఇటీవల బాలసముద్రంలో స్టేషన్ ప్రారంభం కావడంతో హనుమకొండ, కాజీపేట ప్రాంతాలకు చెందిన సుమారు 200 స్వచ్ఛ ఆటోలు చెత్త డంపింగ్ చేసేందుకు బారులు తీరాయి.

జీరో ప్రమాదాల సంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి

ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి

పరకాల, జూన్ 17 : నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్‌ను జీరో ప్రమాదాల సంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పేర్కొన్నారు. పరకాల సబ్ డివిజన్‌లో సోమవారం నిర్వహించిన విద్యుత్ ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. సబ్ స్టేషన్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం సీఎండీ మాట్లాడుతూ.. వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ద్వారా విద్యుత్ వినియోగదారులకు ఉద్యోగులు మరింత చేరువ అవుతారన్నారు. డివిజనల్, సబ్‌డివిజనల్, ఈఆర్‌వో, సెక్షన్ కార్యాలయాల్లో ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. విద్యుత్ ప్రమాదాలు తగ్గించేందుకు ప్రతి ఒక్కరు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రతి అధికారి, ఉద్యోగి, సిబ్బంది నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలన్నారు. జీవో ప్రమాదాలకు గాను ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటు అవసరమైన భద్రతా పరికరాలను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హనుమకొండ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ వెంకటరమణ, డీఈ అనిల్‌కుమార్, ఏడీఈ దేవేందర్, ఏఈ సత్యనారాయణ, ఏఏవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

సబ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న సీఎండీ వరుణ్‌రెడ్డి

ఆలయంలో స్వామి వారి దర్శనానికి బారులుతీరిన భక్తులు

భక్తులతో కిటకిటలాడిన వేయిస్తంభాల ఆలయం

హనుమకొండ చౌరస్తా, జూన్ 17 : హనుమకొండలోని చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో సోమవారం ఉత్తిష్ఠ గణపతికి క్షీరాభిషేకం, గరకపూజ నిర్వహించారు. రుద్రేశ్వరుడికి ఏకాదశ రుద్రాభిషేకం చేసి, మహానివేదన, నీరాజన మంత్రపుష్పాలు నిర్వర్తించినట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. సెలవు దినం కావడంతో వేలాది మంది భక్తులతో దేవాలయం కిటకిటలాడింది. స్వామివారిని దర్శించుకున్న వారిలో జిల్లా కోర్టు న్యాయవాదులు, పోలీసు అధికారులు ఉన్నారు. ఆలయ కార్య నిర్వహణాధికారి వెంకటయ్య భక్తులకు ఇబ్బంది కలుగకుండా తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించారు.

చెరువులో మునిగి ఒకరి మృతి

గీసుగొండ, జూన్ 17: గ్రేటర్ 17వ డివిజన్ దూపకుంట చెరువులో ఈతకు వెళ్లిన ఒకరు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై వెంకన్న కథనం ప్రకారం.. కరీమాబాద్‌కు చెందిన ఆకుల ప్రభాకర్(59) తన కుమారుడు కోటేశ్వర్‌తో కలిసి సోమవారం ఈత కొట్టడానికి దుపకుంట గ్రామ శివారులోని చెరువు వద్దకు వచ్చాడు. ముందుగా చెరువులో దిగిన ప్రభాకర్ మళ్లీ పైకి రాకపోవడంతో కట్టపై ఉన్న కోటేశ్వర్ 100 డయల్ చేశాడు. దీంతో అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని చెరువులో మునిగిపోయిన ప్రభాకర్‌ను బయటకు తీశారు. వెంటనే కుమారుడు వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. కోటేశ్వర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

చికిత్స పొందుతూ ఒకరు..

కరీమాబాద్, జూన్ 17: ఆర్థిక ఇబ్బందులతో రెండు రోజుల క్రితం విషం తీసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన అల్లిపురం గ్రామానికి చెందిన సోమేశ్వర్ (28) ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, 11 నెలల బాబు ఉన్నాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అంగన్‌వాడీ చిన్నారులకు డ్రెస్ కోడ్

- ఈ విద్యా సంవత్సరం నుంచే అమలు
- జూలైలో చిన్నారులకు డ్రెస్సుల అందజేత
- ఇప్పటికే జిల్లాకు చేరిన క్లాత్
- మహిళా ప్రాంగణ సభ్యులకు కుట్టే బాధ్యత

చిన్నారులకు ఇచ్చే యూనిఫాం నమూనా

హనుమకొండ, జూన్ 17 : అంగన్‌వాడీ స్కూళ్లల్లో డ్రెస్ కోడ్ అమలు చేసేందుకు సర్కారు నిర్ణయించింది. ఇందులో భాగంగా జిల్లాలోని హనుమకొండ, భీమదేవరపల్లి, పరకాల ప్రాజెక్టుల పరిధిలోని 788 అంగన్‌వాడీ కేంద్రాల్లోని 6,986 మంది చిన్నారులకు యూనిఫాం అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు. ముందుగా ఒక్కొక్క జత అందజేస్తామన్నారు. మొత్తం నాలుగు రంగుల్లో డ్రెస్‌కోడ్ ఉండనుంది. ఇప్పటికే క్లాత్ జిల్లాకు చేరుకున్నట్లు అధికారులు తెలిపారు. జూలై మొదటి వారంలో చిన్నారులకు పంపిణీ చేసేందుకు ఐసీడీఎస్ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

నాలుగు రంగుల్లో డ్రెస్సులు..

అంగన్‌వాడీ కేంద్రాల్లోని ప్రీ ప్రైమరీ చిన్నారులకు అందించే డ్రెస్ డిజైన్‌లను ఇప్పటికే ఫైనల్ చేశామని ఐసీడీఎస్ అధికారులు తెలిపారు. ఎరుపు, తెలుపు, గ్రే, బ్లూ రంగుల్లో యూనిఫాం కుట్టిస్తామన్నారు. క్లాత్‌ను టీజీ టెస్కో సరఫరా చేస్తుందని తెలిపారు. యూనిఫాం కుట్టే బాధ్యతను మహిళా ప్రాంగణానికి అప్పగించారు. ఈ నెలాఖరులోగా కుట్టు పని పూర్తి చేసి జూలైలో చిన్నారులకు అందజేస్తామన్నారు.

జూలై నెలలో పంపిణీ చేస్తాం..

అంగన్‌వాడీ కేంద్రాల్లోని ప్రీ ప్రైమరీ చిన్నారులకు రాష్ట్ర ప్రభుత్వం డ్రెస్ కోడ్ అమలు చేస్తున్నది. జూలైలో యూనిఫాంలు అందజేస్తాం. పూర్వ ప్రాథమిక విద్యను పటిష్టం చేసేందుకు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల నమోదును బడి బాట కార్యక్రమం ద్వారా ప్రోత్సాహించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు.

– మధురిమ, హనుమకొండ జిల్లా సంక్షేమాధికారి

మంత్రిని కలిసిన కలెక్టర్లు

మంత్రి సురేఖతో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, సత్య శారదాదేవి

హనుమకొండ, జూన్ 17 : హనుమకొండ, వరంగల్ జిల్లాల నూతన కలెక్టర్లు పీ ప్రావీణ్య, సత్య శారదాదేవి మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మంత్రిని కలిసి పూల మొక్కలను అందజేశారు. మంత్రి నూతన కలెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాల అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికలపై మంత్రితో కలెక్టర్లు చర్చించారు.

నేడు జడ్పీ స్థాయీ సంఘాల సమావేశం

హనుమకొండ, జూన్ 17 : వరంగల్ అర్బన్ జిల్లా జడ్పీ స్థాయీ సంఘాల సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో విద్యాలత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2,3,5,6వ స్థాయీ సంఘాల సమావేశాలు ఉదయం 10:30 నుంచి 11.30 గంటల వరకు, 4వ స్థాయీ సంఘ సమావేశం ఉదయం 11:30 నుంచి 12 గంటల వరకు, 7వ స్థాయీ సంఘ సమావేశం 12 నుంచి ఒంటి గంట వరకు, 1వ స్థాయీ సంఘ సమావేశం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకు జరుగుతుందని పేర్కొన్నారు. సభ్యులు హాజరు కావాలని సీఈవో కోరారు.

కమిషనరేట్‌లో ఇద్దరు డీసీపీల బదిలీ

సెంట్రల్ జోన్‌కు షేక్ సలీమా..

జనగామకు రాజమహేంద్ర నాయక్ నియామకం

సుబేదారి, జూన్ 17 : వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో ఇద్దరు డీసీపీలు (నాన్‌క్యాడర్)బదిలీ అయ్యారు. సెంట్రల్ జోన్ డీసీపీగా పనిచేస్తున్న ఎంఏ బారి బదిలీ కాగా, ఆయన స్థానంలో షేక్ సలీమాను నియమించారు. ఇంటెలిజెన్స్ విభాగంలో పని చేస్తున్న రాజమహేంద్ర నాయక్ జనగామ డీసీపీగా నియమించారు. జనగామలో పనిచేస్తున్న సీతారాం డీజీపీ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

అమ్మవారిని దర్శించుకుంటున్న హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

భద్రకాళీని దర్శించుకున్న కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్, జూన్ 17 : నగరంలోని ప్రసిద్ధ భద్రకాళీ ఆలయాన్ని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య సందర్శించారు. సోమవారం ఉదయం ఆలయానికి విచ్చేసిన ఆమెకు ఈవో శేషుభారతి, ప్రధాన అర్చకుడు భద్రకాళీ శేషు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. భద్రకాళీ అమ్మవారికి ఆమె ప్రత్యేక పూజల అనంతరం అర్చకులు మహామండపంలో ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రాలు, ప్రసాదం అందచేశారు. కార్యక్రమంలో హనుమకొండ తహసీల్దార్ విజయకుమార్ పాల్గొన్నారు.

బాధితులను పరామర్శిస్తున్న నాగుర్ల వెంకటేశ్వరరావు

బాధిత కుటుంబానికి పరామర్శ

శాయంపేట, జూన్ 17 : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ మాజీ అధ్యక్షుడు పొడిశెట్టి గణేశ్‌ను తెలంగాణ రాష్ట్ర రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వరరావు సోమవారం పరామర్శించారు. గణేశ్ తల్లి రాజేశ్వరి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రాజేశ్వరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు గంట శ్యాంసుందర్‌రెడ్డి, నాయకులు దుంపల మహేందర్‌రెడ్డి, అడుప ప్రభాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బియ్యం అందజేస్తున్న కౌన్సిలర్ పూర్ణాచారి

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

పరకాల, జూన్ 17 : మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన బాధిత కుటుంబానికి పరకాల మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి బియ్యం అందించారు. గ్రామనికి చెందిన మంగళపల్లి మహేశ్, భ్యాత శైలజ మృతి చెందారు. వీరికి ఇద్దరు చిన్నపిల్లలు ఉండగా, విషయం తెలుసుకున్న కౌన్సిలర్ పూర్ణాచారి వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు అందించారు. ముష్క దేవేందర్, వడ్ల మొగిలి, పుట్ట రవీందర్, మోత్కూరి మహేందర్, పుట్ట నరేశ్, చందుపట్ల వెంకట్‌రెడ్డి, చెల్పూరి రాజు, కందికొండ రాజు, పల్లెబోయిన రాంబాబు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ వరంగల్-2 డీఎం

హనుమకొండ చౌరస్తా, జూన్ 17 : ఆర్టీసీ వరంగల్-2 డిపోకు సంబంధించిన మంగళవారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీఎం సురేశ్ తెలిపారు. హనుమకొండ నుంచి ములుగు, పస్రా, ఏటూరునాగారం, మంగపేట రూట్లలో తిరిగే బస్సులకు సంబంధించి ఆత్మకూరు, ములుగు, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట మండల ప్రయాణికులు తమ సలహాలు, సూచనలను 99592 26048 నంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు.

గురువులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

హనుమకొండ, జూన్ 17 : సుబేదారి పాఠశాలలో 1992-93లో పదో తరగతి చదివిన విద్యార్థులు అదే స్కూల్లో సోమవారం కలుసుకున్నారు. ఆనాడు చదువు చెప్పిన గురువులను సత్కరించారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ జీ నెహ్రూ, పూర్వ విద్యార్థులు నేరెళ్ల సంపత్, నాగరాజు, మల్లేశ్, భాస్కర్ రెడ్డి, వెంకట్, రవి, రమేశ్, మోహన్‌బాబు, అక్బర్ పాల్గొన్నారు.